

చీఫ్ ఎడిటర్: దొండ్లవారు భవ్య (జర్నలిస్ట్)

RNI.No:-APTEL/26/A2902

గ్లోబల్ వార్త

జాతీయ తెలుగు దినపత్రిక

గ్లోబల్ వార్త
తెలుగు దినపత్రిక


"అతికొద్ది కాలంలోనే అత్యధిక ప్రజాదరణ పొందిన"
"గ్లోబల్ వార్త" జాతీయ తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
అన్నమయ్య జిల్లాలోని నియోజకవర్గాల్లో
రాయచోటి,
రాజంపేట, రైల్వేకోడూరు,
మదనపల్లి, పీలేరు,
తంబళ్ళపల్లి, పుంగనూరు
విలేకరులు కావలెను
వివరాలకు కింద ఉన్న ఫోన్ నెంబర్‌ను సంప్రదించండి.
ఫోన్ నెంబర్స్ - 7093627232, 9392480345, 08562-461571
MAIL ID : globalvarthaindia@gmail.com

సంపుటి 1 | సంచిక 62 | 03 -11-2026 | మంగళవారం | పేజీలు -4 | వెల-రూ. 5

వైసీపీలో మనోవేదనకు గురయ్యా

ఏపీలో మూడో ప్రత్యామ్నాయ పార్టీ పెడతా: విజయసాయి

గ్లోబల్ వార్త - విజయవాడ



వైసీపీలో చాలా మనోవేదనకు గురైనట్లు మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. ఏపీ శ్రేయస్సు, అభివృద్ధే లక్ష్యంగా మూడో ప్రత్యా మ్నాయ పార్టీ అవతరించబోతుందని ప్రకటిం చారు. ఈనెల11న కొత్త పార్టీ పేరు ప్రకటి స్తానని.. అన్ని వర్గాల వారికి అధికారం కట్ట బెట్టేలా పనిచేస్తానని తెలిపారు. టీటీడీ బోర్డులో తాను, ఓవీ రమణ పనిచేశామని.. టీటీడీ అభివృద్ధిలో తాము భాగస్వామ్యంతో సమర్ధవం తంగా పని చేశామనే ఆత్మసంతృప్తి ఉందన్నారు. తాను ప్రకటించే పార్టీలో రమణ చేరాలని నిర్ణయిం చడం చాలా సంతోషమన్నారు. వైసీపీలో తాను నేషనల్ జనరల్ సెక్రటరీగా పని చేశానని.. ఇప్పుడు కొత్త పార్టీలో రమణ కూడా అదే పోస్ట్‌లో ఉంటారని చెప్పారు. ఏపీ వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి కొత్తపార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. పార్టీ ఆవిర్భావం తరువాత చేరికలు ఉంటాయని వివరించారు. మిత్రుడు రమణతో కలిసి పార్టీని ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

ఆ ట్రోల్స్‌పై వివరణ..

నవంబర్ 11వ తేదీ.. 11 గంటలు.. 11 నిమిషాలు.. 11 సెకన్లపై వస్తున్న ట్రోల్స్ గురించి మాజీ ఎంపీ వివరణ ఇచ్చారు. 'నేను ఎవరినీ కించ పరిచేందుకు ఇలా పెట్టలేదు. మాకు మూహూర్త బలం అలా వచ్చిందని పండితులు చెప్పారు. ఆ ప్రకారం నేను 11-11-26 న 11 గంటల, 11 నిమిషాల, 11 సెకన్లకు కొత్త పార్టీ ప్రకటిస్తా. ఎవరో భుజాలు తడుముకుంటే నేను ఏమీ చేయలేను. నేను మెంటార్‌గా ఉండి.. అన్ని వర్గాల వారికి అధికారం కట్టబెట్టేలా పని చేస్తా. ప్రజల ఆశీర్వాదంతో ఏపీలో మూడో ప్రత్యామ్నాయంగా ఎదిగి చూపిస్తాం' అని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు.

రిటైర్డ్ ఐపీఎస్ బాలసుబ్రహ్మణ్యం పార్థివదేహానికి సీఎం చంద్రబాబు నివాళి



గ్లోబల్ వార్త - విజయవాడ :

నగరంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి బాలసుబ్రహ్మణ్యం భౌతికకాయానికి సీఎం నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. రిటైర్డ్ ఐపీఎస్ అధికారి బాలసుబ్రహ్మణ్యం చనిపోవడం చాలా బాధాకరమన్నారు. రిటైర్ అయిన రెండు నెలలకే ఆయన చనిపోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

బాలసుబ్రహ్మణ్యం క్యాన్సర్ బారిన పడి యుద్ధమే చేశారని.. చికిత్స తీసుకుంటూనే విధులకు హాజరయ్యారని సీఎం తెలిపారు. 'నాకు ఎప్పటికప్పుడు అప్డేట్ ఇచ్చేవారు.. నాకు ఆయనతో సుదీర్ఘ అనుభవం ఉంది. రాష్ట్ర విభజన సమయంలో చాలా మదనపడ్డారు. ఆ సమయంలో మేము ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా మాకు సూచనలు ఇచ్చేవారు. ఆర్టీసీ ఎండీగా కోరిన వెంటనే పోస్టింగ్ ఇచ్చాను' అని తెలిపారు.

మూడు దశాబ్దాల పాటు వివిధ హోదాల్లో బాలసుబ్రహ్మణ్యం కీలకంగా పని చేశారని చంద్రబాబు అన్నారు. టెక్నాలజీ అంటే చాలా ఆసక్తి అని, రవాణా శాఖ కమిషనర్‌గా విప్లవాత్మక మార్పులు తెచ్చారని తెలిపారు. నీతి నిజాయితీతో ఏ శాఖలో అయినా తనదైన ముద్ర వేశారని కొనియాడారు. రిటైర్ అయిన తరువాత ఆయన అడిగిన సాయం కూడా చేసినట్లు తెలిపారు. బాలసుబ్రహ్మణ్యం ఆత్మకు శాంతికలగాలని కోరుకుంటూ.. ఆయన కుటుంబ సభ్యులకు సీఎం చంద్రబాబు నాయుడు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పులివెందుల ఎన్నికల్లో పోలింగ్ ఏజెంట్లపై దాడులపై విచారణకు ఆదేశాలు

ఎంపీ గురుమూర్తి ఫిర్యాదుపై స్పందించిన రాష్ట్ర ఎన్నికల సంఘం
జిల్లా కలెక్టర్, ఎస్పీలకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశం

గ్లోబల్ వార్త - తిరుపతి: పులివెందుల మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చోటుచేసుకున్న దాడులు, పోలింగ్ ఏజెంట్లను అడ్డుకోవడం, బలవంతంగా బయటకు పంపడం వంటి తీవ్రమైన అంశాలపై తాను చేసిన ఫిర్యాదుకు రాష్ట్ర ఎన్నికల సంఘం స్పందించిందని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తెలిపారు. ప్రజాస్వామ్యబద్ధంగా, స్వేచ్ఛగా ఎన్నికలు జరగాల్సిన సమయంలో పోలింగ్ ఏజెంట్లపై దాడులు జరగడం, పోలింగ్ కేంద్రాల్లోకి వారిని అనుమతించకపోవడం, బలవంతంగా బయటకు పంపడం వంటి ఘటనలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనలపై తాను రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి, పోలింగ్ ఏజెంట్లకు రక్షణ కల్పించాలని, పోలింగ్ కేంద్రాల్లోకి వారి ప్రవేశానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని, జరిగిన ఘటనలపై నిష్పక్షపాతంగా విచారణ జరిగేలా కోరినట్లు తెలిపారు. అంతేకాకుండా ఎన్నికలకు సంబంధించిన రికార్డులను భద్రపరచి, బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు వెల్లడించారు. ఎంపీ ఫిర్యాదుపై స్పందించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం, వైఎస్సార్ కడప జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా ఎస్పీకి ఆదేశాలు జారీ చేసింది. పోలింగ్ ఏజెంట్లపై దాడులు, పోలింగ్ కేంద్రాల్లోకి ప్రవేశించకుండా అడ్డుకోవడం, బలవంతంగా బయటకు పంపడం వంటి అంశాలపై విచారణ జరిపి, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. తీసుకున్న చర్యలపై నివేదిక సమర్పించాలని కూడా ఆదేశించింది. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే ప్రతి ఒక్కరికీ భద్రత కల్పించడం ఎన్నికల అధికారుల బాధ్యత అని ఎంపీ గురుమూర్తి అన్నారు. అధికార యంత్రాంగం ఎలాంటి రాజకీయ

తరువాయి 2లో

"పోలీసులు చంపకపోతే... నేనే చంపుతా"

రాప్తాడు ఉన్మాదికి చికిత్సపై బాధితురాలి ఫ్రెండ్ ఫైర్



గ్లోబల్ వార్త - అనంతపురం:

అనంతపురం, నవంబర్ 2: రాప్తాడులో విద్యార్థినిపై అత్యంత పాషవికంగా దాడి చేసిన నిందితుడికి చికిత్స అందించడంపై ఆమె స్నేహి తురాలు లక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేసింది. తన స్నేహితురాలిపై దారుణంగా దాడి చేసిన నిందితుడికి చికిత్స ఎలా చేస్తారని.. పోలీసులు చంపకపోతే తానే చంపుతానంటూ ఫైర్ అయిం ది. ఇలాంటి నిందితులకు ట్రీట్మెంట్ ఇస్తే తమ లాంటి వారి పరిస్థితి ఏంటని బాలిక ప్రశ్నిం చింది. పోలీసులే ఆస్పత్రికి తీసుకువచ్చి చికిత్స అందిస్తున్నారని తెలిసినప్పుడు బాదేసిం దంటూ ఆవేదన చెందింది.

ఉన్మాదిని అక్కడే చంపేసి పాతేసి ఉంటే సంతోషించేవాళ్లమని బాలిక పేర్కొంది. చికిత్స అందించకుండా నిందితున్ని చంపేస్తేనే న్యాయం జరిగినట్లని తెలిపింది. ఉదయం 10:30 గంట ల సమయంలో విద్యార్థులంతా క్లాసులో ఉన్న ప్పుడు తన స్నేహితురాలిపై ఒక్కసారిగా రంపం తో వచ్చి దాడి చేశాడంటూ కన్నీరు మున్నీరుగా విలపించింది. నిందితుడిని కఠినంగా శిక్షించా లని.. ఆస్పత్రిలో అతడికి చికిత్స అందించ కూడదని బాధితురాలి స్నేహితురాలు డిమాండ్ చేసింది.

రాప్తాడు ఘటనలో పోలీసుల కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన ఉన్మాది హేమంత్ ప్రస్తుతం జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలి సిందే. అతడి ఆరోగ్య పరిస్థితిపై ఆస్పత్రి సూప రింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి వివరాలు వెల్లడిం చారు. నిందితుడు హేమంత్ కుడి కాలుకు తీవ్ర గాయం కావడంతో సగం కాలు తొలగించే పరి స్థితి రావొచ్చన్నారు. కుడి కాలుకు రక్త సరఫరా తగ్గిందని తెలిపారు. రక్త ప్రసరణ ఎందుకు తగ్గిందో ఆపరేషన్ థియేట ర్లోనే తెలుస్తుందని చెప్పుకొచ్చారు. రక్త సరఫరా బాగుంటేనే నరా లు, కండరాలు బాగుంటాయన్నారు. రక్త సర ఫరా లేకుంటే కండరాలు చెడి పోతాయని ఆస్ప త్రి సూపరింటెండెంట్ మల్లేశ్వరి వెల్లడించారు.

కాగా.. రాప్తాడు జెడ్పీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై దాడి అనంతరం నిందితుడు హేమంత్ పరారవగా.. అతడి కోసం పోలీసులు తీవ్రంగా గాలించారు. నిందితుడిని పట్టుకునేం దుకు 15 బృందాలు రంగంలోకి దిగాయి. చివ రకు ఆత్మకూరు అటవీ ప్రాంతంలో నిందితుడు ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో వెంటనే హేమంత్‌ను అదుపులోకి తీసు కునేందుకు పోలీసులు ప్రయత్నించారు. అయితే పోలీసులపై నిందితుడు రాళ్లతో దాడికి తెగ బడ్డాడు. పరిస్థితి చేయిదాటిపోవడంతో హేమం త్‌పై పోలీసులు కాల్పులు జరిపారు. నిందితుడి రెండు కాళ్లల్లోకి బుల్లెట్లు దూసుకెళ్లాయి. తీవ్రంగా గాయపడిన హేమంత్‌ను పోలీ సులు అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

ఆంధ్రప్రదేశ్ వైపు దూసుకొస్తున్న మురసు తుఫాన్

అప్రమత్తంగా ఉండాలన్న ప్రఖర్ జైన్..



గ్లోబల్ వార్త - అమరావతి: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుఫాన్ 'మురసు' ఆంధ్రప్రదేశ్ వైపు దూసుకొస్తోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. నవంబర్ 2వ తేదీ అర్ధరాత్రి నుంచి నవంబర్ 3వ తేదీ తెల్లవారుజాము మధ్య ఒంగోలు సమీపంలో తుఫాన్ తీరం దాటే అవకాశం ఉందని వెల్లడించింది. గత ఆరు గంటలుగా తుఫాన్ గంటకు 14 కిలోమీటర్ల వేగంతో కదులుతోందని పేర్కొంది.

ప్రస్తుతం నెల్లూరుకు 120 కిలోమీటర్లు, కావలికి 140 కిలోమీటర్లు, తిరుపతికి 170 కిలోమీటర్లు, ఒంగోలుకు 180 కిలోమీటర్లు, బాపట్లకు 200 కిలోమీటర్ల దూరంలో తుఫాన్ కేంద్రీకృతమై ఉందని ఏపీఎస్‌డీఎంఏ తెలిపింది. ఈ మేరకు సోమవారం మధ్యాహ్నం 1:30 గంటలకు తుఫాన్ వివరాలతో బులెటిన్‌ను విడుదల చేసింది. మురసు ప్రభావంతో ఏపీలోని దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ సంస్థ తెలిపింది. అలాగే, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. దక్షిణ కోస్తా, రాయలసీమలోని ఇతర జిల్లాల్లోనూ అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలు ఉన్నాయని ఏపీఎస్‌డీఎంఏ పేర్కొంది.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఏపీఎస్‌డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు. తుఫాన్ తీరం దాటే సమయంలో అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావద్దని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు. మరోవైపు, తుఫాన్ తీరానికి చేరువయ్యే కొద్దీ వాతావరణ పరిస్థితులు మరింత తీవ్రంగా మారే అవకాశం ఉండటంతో, కూటమి ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.

మురసు తుఫాన్‌పై సర్కార్ హైఅలర్ట్..
48 గంటలు అప్రమత్తంగా ఉండాలని అనిత ఆదేశం



మురసు తీవ్రతుఫాన్ నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ చేపట్టింది. తుఫాన్ ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈరోజు, రేపు.. రాయల సీమ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, అర్ధరాత్రి– తెల్లవారుజాము సమ యంలో ఒంగోలు సమీపంలో తుఫాన్ తీరం దాటే అవకాశం ఉందని తెలిపిన హోంమంత్రికి ప్రఖర్ జైన్ తెలిపారు. దక్షిణకోస్తా, రాయలసీమ జిల్లాల కలెక్టర్లు అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని హోం మంత్రి సూచించారు. ప్రాణ, ఆస్తి నష్టం జరగ కుండా కలెక్టర్లు కృషి చేయాలని.. ఎలక్ట్రికల్ లైన్ల మీద చెట్లను ముందు గానే తొలగించాలని తెలిపారు. విద్యుత్, నెట్‌వర్క్ సమస్యల తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. మత్స్యకారుల బోట్లు, వలలు సురక్షితంగా ఉంచుకునేలా అలర్ట్ చేయా లని సూచనలు చేశారు. అధి కార యంత్రాంగం 48గంటల పాటు హైఅలర్ట్‌గా ఉండాలని ఆదేశిం చారు. తుఫాన్‌ను ఎదుర్కోడానికి అన్ని విధాలా సిద్ధంగా ఉండాలన్నారు.



మురసు తుఫాన్‌పై అప్రమత్తంగా ఉండండి
అధికారులకు పవన్ ఆదేశాలు

'మురసు' తుఫాన్ నేపథ్యంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ అధికారులతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. మురసు తుఫాన్ల అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. నెల్లూరు, ప్రకాశం, బాపట్ల, కృష్ణా జిల్లాలపై తుఫాన్ తీవ్ర ప్రభావం చూపనుందని తెలిపారు. అత్యంత భారీ వర్షాల హెచ్చరికలు ఉన్న ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేయాలని.. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు.వాగులు, వంకల చెంత జన సంచారం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పవన్ సూచించారు. తాగు నీరు, విద్యుత్ సరఫరాలో అంతరాయాలను వీలైనంత త్వరగా పునరుద్ధరించేలా సమన్వయం చేసుకోవాలన్నారు. ప్రజలు ప్రభుత్వం నుంచి వచ్చే హెచ్చరికలు పాటిస్తూ, యంత్రాంగానికి సహకరించాలని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

తితిదే పాలకమండలి స్థానంలో ప్రత్యేక అధికారుల కమిటీ నియామకం!

తిరుమల తిరుపతి దేవస్థానంపాలకమండలి పదవీకాలం ముగియడంతో, నూతన పాలకమండలి ఏర్పాటు అయ్యే వరకు దేవస్థానం పరిపాలనా బాధ్యతలను నిర్వహించేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన లిప్రత్యేక అధికారుల కమిటీ (గ్రూజూవఽఅటఅవఽ ూబట్ప్రశీతీట్ఱఎ) ను ప్రభుత్వం నియమించింది.

ప్రత్యేక అధికారుల కమిటీ వివరాలు:

ముద్దాడ రవిచంద్ర, ఐఎఎస్– తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో – కమిటీ చైర్మన్.

వి. వినయ్ చంద్, ఐఎఎస్ – ప్రభుత్వ కార్యదర్శి, ఆర్థిక శాఖ – సభ్యుడు.

కె. కన్నబాబు, ఐఎఎస్ – ప్రభుత్వ కార్యదర్శి, రెవెన్యూ (ఎండోమెంట్స్) శాఖ (ఎఫ్ఏసి) – సభ్యుడు.

ఆంధ్రప్రదేశ్ చారిటబుల్ అండ్ హిందూ రిలీజియస్ ఇన్‌స్టిట్యూషన్స్ అండ్ ఎండోమెంట్స్ చట్టం, 1987లోని సెక్షన్ 137 ప్రకారం ఈ ప్రత్యేక అధికారుల కమిటీని ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీ ఋణ పాలక మండలికి ఉండే అన్ని అధికారాలను వినియోగించడంతో పాటు, పాలకమండలి నిర్వహించాల్సిన అన్ని విధులను నిర్వహిస్తుంది. పదవీకాలం: ఈ ప్రత్యేక అధికారుల కమిటీ ఒక సంవత్సరం పాటు లేదా నూతన పాలకమండలి ఏర్పాటు అయ్యే వరకు, ఈ రెండింటిలో ఏది ముందుగా జరిగితే అప్పటివరకు కొనసాగుతుంది.

పంజాబ్‌లో ఆప్‌కు భారీ షాక్

బీజేపీలో చేరిన ముగ్గురు తిరుగుబాటు ఎమ్మెల్యేలు!

గ్లోబల్ వార్త - న్యూఢిల్లీ



పంజాబ్ శాసనసభ ఎన్నికలకు(2027) ముందు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ కి కోలుకోలేని దెబ్బ తగిలింది. ఆప్ తిరుగుబాటు ఎమ్మెల్యేలు కున్వర్ విజయ్ ప్రతాప్ సింగ్ (అమృత్‌సర్ నార్త్), హర్మీత్ సింగ్ పఠాన్‌మజ్రా (సనౌర్), చేతన్ సింగ్ జోరామజ్రా (సమానా) న్యూఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో భారతీయా జనతా పార్టీ (దీఖ్రీ)లో చేరారు.

పంజాబ్‌లో తన ప్రాతినిధ్యం, రాజకీయ ప్రభావాన్ని బలోపేతం చేసుకోవాలని భావిస్తున్న బీజేపీకి ఈ పరిణామం పెద్ద ఊతాన్ని ఇచ్చింది. మాజీ ఐపీఎస్ అధికారి అయిన కున్వర్ విజయ్ ప్రతాప్ సింగ్ తన పంజాబ్ అసెంబ్లీ సభ్యత్వానికి, ఆప్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. స్పీకర్ కుల్తార్ సింగ్ సంధ్వాన్‌కు తన రాజీనామా లేఖను పంపి, ఆ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.

పటియాలా జిల్లాకు చెందిన హర్మీత్ సింగ్ పఠాన్‌మజ్రా (సనౌర్) చేతన్ సింగ్ జోరామజ్రా (సమానా) ఇద్దరూ అంతకుముందే ఆప్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. చేతన్ సింగ్ జోరామజ్రా 2022 అసెంబ్లీ ఎన్నికల్లో శిరోమణి అకాలీదళ్ (ూూణ) అభ్యర్థి సుర్జీత్ సింగ్ రఖ్రాపై 39,713 ఓట్ల మెజారిటీతో సమానా స్థానాన్ని గెలుచుకున్నారు. హర్మీత్ సింగ్ పఠాన్‌మజ్రా.. సనౌర్ స్థానంలో ూూణ అభ్యర్థి హరీందర్ పాల్ సింగ్ చందుమజ్రాను 49,122 ఓట్ల తేడాతో ఓడించారు. కున్వర్ విజయ్ ప్రతాప్ సింగ్.. అమృత్‌సర్ నార్త్ నియోజకవర్గంలో ూూణ అభ్యర్థి అనిల్ జోషిపై 28,318 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

ఇక, 2027 పంజాబ్ ఎన్నికల నిమిత్తం ఆప్ ఇటీవల 40 మంది అభ్యర్థులతో కూడిన తొలి జాబితాను విడుదల చేసిన కొద్ది రోజులకే ఈ పరిణామం చోటుచేసుకుంది. ఈ జాబితాలో ముఖ్యమంత్రి భగవంత్ మాన్ (ధూరీ నియోజకవర్గం) తో పాటు స్పీకర్ కుల్తార్ సింగ్ సంధ్వాన్ (కోట్‌కాపురా), కుల్దీప్ సింగ్ ధాలివాల్ (అజ్నాలా), బల్జిందర్ కౌర్ (తల్వాండి సాబో) తదితరులు ఉన్నారు. అలాగే భోండ్సీ జైలులో ఉన్న పార్టీ నాయకుడు సంజీవ్ అరోరాను లూథియానా వెస్ట్ నుంచి నామినేట్ చేశారు.

పంజాబ్‌లోని 117 అసెంబ్లీ స్థానాలకు 2027 ప్రారంభంలో (ఫిబ్రవరి–మార్చి సమయంలో) ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, గోవా, మణిపూర్‌లతో పాటు ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు 2027 మార్చి 16తో ముగియనుంది. 2022 అసెంబ్లీ ఎన్నికలలో ఆప్ 92 స్థానాల్లో చరిత్రాత్మక విజయాన్ని సాధించగా, కాంగ్రెస్ 18 స్థానాలకు పరిమితమైన సంగతి తెలిసిందే.



కమాండ్ కంట్రోల్ రూమ్ హెల్ప్‌లైన్ ఏర్పాటు

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

గ్లోబల్ వార్త – పుట్టపర్తి

మురసు తుఫాను ప్రభావం దృష్ట్యా శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా యంత్రాంగం సూచించింది. తుఫాను కారణంగా భారీ వర్షాలు, ఈదురుగాలులు మరియు ఇతర ప్రకృతి వైపరీత్యాలు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడమైనది.ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో, వర్షాలు, వరదలు, చెట్లు లేదా విద్యుత్ స్తంభాలు నేలకొరగడం, రహదారులపై నీరు నిలిచిపోవడం తదితర సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే జిల్లా కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ హెల్ప్‌లైన్ నంబర్ 08555-289039 కు సమాచారం అందించవలసిందిగా కోరడమైనది. ప్రజలు తుఫాను ప్రభావిత పరిస్థితులపై అధికారిక సూచనలు పాటిస్తూ, అవసరం లేని ప్రయాణాలను నివారించాలి. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. విద్యుత్ తీగలు, నీటితో నిండిన ప్రాంతాలు మరియు ప్రమాదకర ప్రదేశాలకు దూరంగా ఉండాలి. ప్రజల భద్రత దృష్ట్యా జిల్లా యంత్రాంగం అవసరమైన చర్యలు చేపడుతోంది. అత్యవసర సహాయం మరియు సమస్యల పరిష్కారం కోసం పై హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించవలసిందిగా శ్రీ సత్యసాయి జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేయడమైనది.

మునిసిపల్ ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో నిఘా ఎస్పి



గ్లోబల్ వార్త – కడప జిల్లా : మూడు న మంగళ వారం జరగనున్న మునిసిపల్ ఎన్నికల కౌంటింగ్ కు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ కౌంటింగ్ కు సంబంధించి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్.పి పత్రికా ప్రకటనలో తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతా వ్యవస్థ ఉంటుందన్నారు.కౌంటింగ్ కేంద్రాల వద్ద అత్యాధునిక డ్రోన్ కెమెరాలతో నిరంతరం నిఘా కొనసాగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ణఖీవీణ (డోర్ ఫ్రేమ్ మెటల్ డిటెక్టర్) లతో తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రాల సమీపంలో చెక్ పోస్టులు ఏర్పాటు చేశామన్నారు. పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో పికెట్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎవరైనా, ఎక్కడైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గెలుపొందిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాణా సంచాకాల్చడం నిషేధించడం జరిగిందన్నారు. గెలిచిన అభ్యర్థులు, ఓటమి చెందిన అభ్యర్థులు సంయమనం పాటించాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించిన ఏజెంట్లు, అభ్యర్థులు మాత్రమే పంపించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రాలకు వచ్చే ఏజెంట్లు, అభ్యర్థులు(క్యాండిడేట్స్) ఎన్నికల నియమావళి ఆదేశాలను పాటించాలన్నారు. కౌంటింగ్ జరిగే రోజు జిల్లాలో ఎక్కడా మద్యం విక్రయించ కూడదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఏటువంటి సభలు, సమావేశాలు నిర్వహించ రాదన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా రెచ్చగొట్టేవిధంగా వ్యాఖ్యలు చేయడం గాని, కవ్వింపు చర్యలకు గాని పాల్పడరాదన్నారు.

ఓట్ల లెక్కింపునకు పటిష్ట పోలీసు బందోబస్తు



గ్లోబల్ వార్త – శ్రీసత్యసాయి జిల్లా

శ్రీ సత్యసాయి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు బందోబస్తు, అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ గారు తెలిపారు.కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా విధులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.కౌంటింగ్ సిబ్బంది, అభ్యర్థుల ఏజెంట్లకు ప్రత్యేక ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేసి, క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించిన అనంతరమే కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. కౌంటింగ్ హాళ్లలోకి మొబైల్ ఫోన్లు, పెన్నులు, పేపర్లు తదితర నిషేధిత వస్తువులను తీసుకెళ్లడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, భద్రతా విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ఎన్నికల ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఏజెంట్లు, ప్రజలు పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి అన్న గారిని తన నివాసంలో కలిసి, నా కుమార్తె వైఎస్ అంజలి రెడ్డి - సోమల రఘురామ్ రెడ్డిల వివాహ మహోత్సవానికి కుటుంబ సమేతంగా విచ్చేసి, కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించాలని వివాహ ఆహ్వాన పత్రికను అందించడం జరిగింది.

పులివెందుల ఎన్నికల్లో

(మొదటి పేజీ తరువాయి)

ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, బాధ్యులుగా తేలిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కుతో పాటు పోలింగ్ ఏజెంట్ల విధులు నిర్వహించే స్వేచ్ఛ కూడా అత్యంత కీలకమని, భయపెట్టడం, దాడులు చేయడం, అడ్డుకోవడం వంటి చర్యలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఉండకూడదని పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం స్పందించడం స్వాగతించదగిన పరిణామమని, అయితే విచారణ కేవలం కాగితాలకే పరిమితం కాకుండా వాస్తవాలు వెలుగులోకి తీసుకువచ్చి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఎంపీ మద్దిల గురుమూర్తి డిమాండ్ చేశారు.



సైకిల్ టైర్‌ను పంచర్ చేయాలి.. ఫ్యాన్‌ను గిరగిరా తిప్పించాలి" మాజీ మంత్రి రోజా

గ్లోబల్ వార్త -నగిరి: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో నగిరి రూరల్ మండలం వికెఆర్ పురం ఎంపీటీసీ అభ్యర్థి భారతి రాము, రూరల్ మండలం జెడ్పీటీసీ అభ్యర్థి తులసమ్మలకు మద్దతుగా మాజీ మంత్రి, నగరి నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ శ్రీమతి ఆర్కే రోజా గారు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆశీస్సులతో పార్టీ తరఫున పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా వికెఆర్‌పురం ఎంపీటీసీ పరిధిలోని మీరా సాహిబ్, పాల్యం పంచాయతీలలో రోజా గారు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ సంద ర్భంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు, వాటి అమలుపై రోజా ప్రశ్నలు సంధిస్తూ ప్రజలకు వివరించారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రజలకు అందించిన లబ్ధిని గుర్తు చేశారు. ప్రచారంలో రోజా మాట్లాడుతూ "సైకిల్ టైర్‌ను పంచర్ చేయాలి.. ఫ్యాన్‌ను గిరగిరా తిప్పిం చాలి.. ఫ్యాన్ గాలి ప్రతి ఇంటిలో ఉండాలి" అంటూ తనదైన శైలిలో వ్యాఖ్యానించారు. ఎంపీటీసీ అభ్యర్థి భారతి రాము, జెడ్పీటీసీ అభ్యర్థి తులసమ్మకు మద్దతుగా పార్టీ నాయ కులు, కార్యకర్తలు ప్రజ ల్లోకి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

జిల్లాలో సుగంధ, ఔషధ మొక్కల పెంపునకు పెద్దపీట

జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

గ్లోబల్ వార్త – పుట్టపర్తి

శ్రీసత్యసాయి జిల్లాలో అరోమాటిక్ మరియు మెడిసినల్ ప్లాంట్స్ (సుగంధ, ఔషధ మొక్కలు) సాగును విస్తృతంగా పెంచేందుకు జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ అధ్యక్షతన కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నందు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర మెడిసినల్ ప్లాంట్స్ బోర్డ్ సీఈవో చంద్రశేఖర్ ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించారు.భారత ప్రభుత్వం సహాయ సహకారాలతో అమలు చేయనున్న ఈ పథకం ద్వారా జిల్లాలో సుమారు 1300 నుండి 1500 హెక్టార్లలో మొక్కలు పెంపకం చేపట్టాలని నిర్ణయించారు.

విభాగాల వారీగా కేటాయించిన లక్ష్యాలు:

ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ : 200 హెక్టార్లు

సోషల్ ఫారెస్ట్రీ: 200 హెక్టార్లు

హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ : 200 హెక్టార్లు

అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్: 200 హెక్టార్లు

సెరికల్చర్ డిపార్ట్‌మెంట్: 50 హెక్టార్లు

డ్వామా: 600 హెక్టార్లు

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఆసక్తిగల రైతులను మరియు అనువైన భూములను వెంటనే గుర్తించాలి. ఫారెస్ట్ ఏరియాలకు ఆనుకుని ఉన్న భూములను ఈ సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కేటాయించిన టార్గెట్‌కు సంబంధించి రెండు రోజుల్లోగా సమగ్ర ప్రాజెక్టు నివేదిక (ణూ=) తయారు చేసి పంపించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీఎఫ్‌వో చక్రపాణి, సోషల్ ఫారెస్ట్రీ డీఎఫ్‌వో శ్రీనివాసులు, ఉద్యానవన శాఖ అధికారి జయకుమార్, వ్యవసాయం డిఎఓ కృష్ణయ్య,డ్వామా పీడీ విజయ ప్రసాద్, సెరికల్చర్ జెడి శోభారాణి,అధికారులు మరియు మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు సీఈవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



గెలుపే లక్ష్యంగా మారెడ్డి లతా రెడ్డి ఎన్నికల ప్రచారం

గ్లోబల్ వార్త – పులివెందుల రూరల్

పులివెందుల మండలంలోని నలపురెడ్డిపల్లె గ్రామంలో సోమవారం జోరుగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పులివెందుల మండల కూటమి జడ్పీటీసీ అభ్యర్థి బొంగాని భారతి యాదవ్ తరపున గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ, కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వర్షం ఎంత తీవ్రంగా కురిసినా ప్రజల్లోకి వెళ్లి మద్దతు కూడగట్టడమే లక్ష్యంగా ప్రచారం కొనసాగించారు. ఈ ఎన్నికల ప్రచారంలో పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి తో పాటు పులివెందుల మండల టీడీపీ అధ్యక్షుడు మర్రల జగన్మోహన్ రెడ్డి, యోగానంద రెడ్డి, పులివెందుల మండల మాజీ వైస్ ఎంపీపీ విశ్వనాథ రెడ్డి, బాబు రెడ్డి తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చిరంజీవి,రామ్ చరణ్ తో అమిత్ షా భేటీ
బేగంపేట గ్రాండ్ కాకతీయ హోటల్లో మీటింగ్

సీఎం రేవంత్ రెడ్డికి సత్యసాయి శతాబ్ది ఉత్సవాల ఆహ్వానం

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జే. రత్నాకర్, చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎస్.జీ. చలం తదితరులు ముఖ్యమంత్రిని కలిసి భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జన్మ శతాబ్ది ఉత్సవాలకు హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు. శతాబ్ది ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ నెల 23వ తేదీన భగవాన్ శ్రీ సత్యసాయి బాబా జన్మ శతాబ్ది వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ వేడుకలకు ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. పుట్టపర్తి నుంచి ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన సత్యసాయి సేవా కార్యక్రమాలు, మానవతా విలువలను చాటిచెప్పే ఈ శతాబ్ది ఉత్సవాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.



కేంద్ర బృందంతో సిఎం భేటీ

గ్లోబల్ వార్త – అమరావతి

అర్నబ్ తుపాను నష్టం అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర బృందంతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నేడు భేటీ అయ్యారు. తుఫాను నష్టానికి సంబంధించిన ప్రాథమిక నివేదికను కేంద్రానికి వెంటనే పంపించామని, త్వరితగతిన రాష్ట్రానికి వచ్చి జరిగిన తుపాను నష్టం అంచనా వేసిన కేంద్ర బృందానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నానని సీఎం అన్నారు. రియల్ టైమ్ గవర్నెన్స్ కేంద్రంతో పాటు వివిధ టెక్నాలజీల అనుసంధానంతో ప్రాణ నష్టాన్ని భారీగా తగ్గించ గలిగామని, అర్నబ్ మిగిల్చిన నష్టాన్ని ఇంకా పూడ్చుకోకముందే మురసు తుఫాను రాష్ట్రాన్ని తాకు తోందని అన్నారు. విద్యుత్ పునరుద్ధరణకు 7వేల మందితో యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తున్నామని, కేంద్ర బృందం త్వరితగతిన సిఫార్సులు సిద్ధం చేసి నష్టాన్ని భర్తీ చేసేలా సహకరించాలని కోరారు. ప్రాథమిక అంచనా ప్రకారం అర్నబ్ తుపాను కారణంగా వాటిల్లిన నష్టం రూ.4526 కోట్లుగా రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది.



వైకాపా జడ్పిటిసి అభ్యర్థి సత్య ప్రభావతమ్మను ఆశీర్వదించండి

వేముల మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి

గ్లోబల్ వార్త – వేముల

గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పరుగులు పెట్టాలంటే జడ్పిటిసి ఎన్నికల్లో వైయస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించాలని వేముల మండల పరిశీలకులు లింగాల రామలింగారెడ్డి వేల్పుల రాము స్థానిక మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామాల్లో పర్యటించి ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. సోమవారం వేముల మండల పరిధిలోని స్థానిక వేల్పుల మరియు బేస్తావారి పల్లి గ్రామాలలో వేముల మండల వైకాపా జడ్పిటిసి అభ్యర్థి నాగేళ్ల సత్య ప్రభావతమ్మ (వైకాపా మండల కన్వీనర్ నాగేళ్ల సాంబశివరెడ్డి సతీమణి), నాగేళ్ల విశ్వేశ్వర్ రెడ్డి , నాగేళ్ల హర్షవర్ధన్ రెడ్డి , నాగేళ్ల హరినాథ్ రెడ్డి ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మద్దతుగా..మండల ,మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగాల ఉషారాణి , వేల్పుల మాజీ సర్పంచ్ లింగాల పార్వతమ్మ మద్దతునిస్తూ ప్రచారణ కార్యక్రమంలో పాల్గొంటూ, గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి చేసిన గ్రామాల అభివృద్ధిని సంక్షేమాన్ని వివరిస్తూ ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థిస్తూ ప్రచార కార్యక్రమాలను కొనసాగించారు వేముల మండల వైసీపీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



తుఫాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండండి : కలెక్టర్

గ్లోబల్ వార్త – కడప

బంగాళాఖాతంలో ఏర్పడిన "మురసు" తుఫాను ప్రభావంతో జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి గారు ఆదేశించారు. తుఫాను ప్రభావంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి, పంట నష్టం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని సూచించారు.

తుఫాను పరిస్థితులు, జిల్లాలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, సంసిద్ధతపై సోమవారం జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ డివిజన్ స్థాయి అధికారులు, మండల తహసీల్దార్లతో జిల్లా కలెక్టర్ గారు టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ, క్షేత్రస్థాయిలో పరిస్థితులను పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. తుఫాను ప్రభావంతో ఎదురయ్యే ఎలాంటి పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలన్నారు. మండలాల వారీగా చెరువు కట్టలు, కాలువ గట్ల పరిస్థితులను పరిశీలించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రిజర్వాయర్లు, నదులు, వాగులు, వంకలు, చెరువులు పొంగిపొర్లే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పరివాహక ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలన్నారు. అవసరమైనప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, సహాయక చర్యలు చేపట్టేందుకు సిబ్బందిని 24 గంటలు అందుబాటులో ఉంచాలని సూచించారు.

ప్రజలకు అత్యవసర సహాయం అందించేందుకు జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక నియంత్రణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. తుఫాను సంబంధిత సమస్యలు, అత్యవసర సహాయం కోసం ప్రజలు కింది ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు:

ల్యాండ్‌లైన్: 08562-246344

మొబైల్: 9849904124

ప్రజలు వాతావరణ శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలని, అధికారుల సూచనలు లేకుండా రిజర్వాయర్లు, నదులు, చెరువులు, కుంటలు, వాగులు, వంకలు వంటి ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లరాదని జిల్లా కలెక్టర్ గారు కోరారు. తుఫాను ప్రభావం సాధారణ స్థితికి వచ్చే వరకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

‘సర్’ లోపాలపై సుప్రీం అసహనం

ఎట్టకేలకు కోట్లాదిమంది ఓటర్లు, లక్షలాదిమంది యువత, ప్రతిపక్షపార్టీలు గత ఏడాదికిపైగా ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ లోని అవకతవకలపై చేస్తున్న న్యాయపోరాటం సుప్రీం కోర్టు పరిగణనలోకి రావడం చెప్పుకోదగిన అంశం. ఈ ప్రక్రియ అన్యాయమైనది, చట్టవిరుద్ధమైనది, రాజ్యాంగ విరుద్ధమైనది, ప్రజాస్వామ్య స్ఫూర్తికి వ్యతిరేకమైనదని ఓటర్లు, యువత, ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. సుప్రీం కోర్టు ఇదే విధంగా ముందుగానే స్పందించి ఉంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు పోరాడుతున్న వారికి ఎదురైన ఎన్నో ఇబ్బందులు, అనవసరమైన బాధలు తప్పి ఉండేవి. అంతేకాకుండా ఈ కాలంలో జరిగిన ఎన్నికలు ప్రజల నిజమైన అభిప్రాయాన్ని, వారు తమ పాలకులుగా ఎవరిని ఎన్నుకోవాలనుకుంటున్నారో వారి నిర్ణయాలను మరింత కచ్చితంగా ప్రతిబింబించి ఉండేవి.ఢిల్లీలో చేపట్టిన ‘సర్’ ప్రక్రియకు సంబంధించి దాఖలైన పిటిషన్‌పై బుధవారం విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వం లోని ధర్మాసనం ఎన్నికల సంఘాన్ని కొన్ని కీలక ప్రశ్నలు అడిగింది. ఇప్పటికే ఓటరుగా నమోదైన వ్యక్తి ఏ కారణం చేతనో ఎన్యుమరేషన్ ఫారాన్ని తిరిగి ఎన్నికల సంఘానికి సమర్పించకపోతే అతని ఓటు హక్కును శాశ్వతంగా రద్దు చేస్తారా? ఓటరు జాబితా నుంచి తొలగించిన వ్యక్తులను మళ్లీ ఫారం 6 నింపి కొత్త ఓటర్లుగా దరఖాస్తు చేసుకోవాలని కోరడం తప్పు కాదా? ఎవరైనా ఓటరు తన నివాసం చిరునామా మార్చుకుంటే ఆ కొత్త చిరునామా వివరాలను మాత్రమే తెలియజేసే అవకాశం ఎందుకు ఇవ్వకూడదు? ఎన్యూమరేషన్ ఫారాలను సమయానికి సమర్పించలేదని ఓటర్ల జాబితానుంచి తొలగించబడిన వ్యక్తులు, ఆ తర్వాత అదే ఫారాలను సమర్పించే అవకాశం ఎందుకు కల్పించకూడదు? అని అభ్యంతరాలు లేవదీసింది. అలాగే చట్టం నిర్దేశించిన పరిధిని మించి ఫారం6 లో మార్పులు చేయడానికి ఎన్నికల సంఘానికి ఏ అధికారం ఉందని నిలదీసింది. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా, ఢిల్లీ లోని మొత్తం 1.45 కోట్ల మంది ఓటర్లలో సుమారు 47లక్షల మంది పేర్లు ముసాయిదా ఓటర్ల జాబితానుంచి తొలగించబడ్డాయి. ఈ 47లక్షల మంది ఓటర్లను తిరిగి సంప్రదించేందుకు, వారి వివరాలను నిర్ధారించేందుకు ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని సుప్రీం కోర్టు ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. ప్రస్తుత ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) విధానంలో లోపం ఏమిటంటే ఓటర్ల నమోదు బాధ్యతను ప్రభుత్వం నుంచి ఓటర్ల బాధ్యతగా మార్చడం. ఒక వ్యక్తి కేవలం నివాసం మాత్రమే మార్చుకున్నా ఓటర్ల జాబితానుంచి అతని పేరును తొలగించేస్తున్నారు.బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితానుంచి తొలగించిన పేర్లలో 55% మంది ‘చిరునామా మార్చుకున్నారు’, లేదా ‘అందుబాటులో లేరు’ అనే కారణాలతో తొలగించబడ్డారు. ఈ పరిస్థితి సర్ మూడో దశలోని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 72 శాతానికి పెరిగింది.

ఇవే కారణాలతో కర్ణాటకలో సుమారు 84లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించారు. అయితే అభ్యంతరాలు, క్లెయిమ్‌ల దశలో కొత్త ఓటర్లతో కలిపి నికరంగా కేవలం 8.2లక్షల మందిని మాత్రమే జాబితాలో తిరిగి చేర్చారు. నివాసం మార్చుకున్న ఓటర్లను కొత్త ఓటర్లుగా మళ్లీ దరఖాస్తు చేసుకోమని కోరడం వల్ల ఎన్నికల సంఘం చారిత్రాత్మక లక్ష్యమైన ఓటు హక్కును విస్తరించే విధానం దెబ్బతింటుంది. 2002 03లో ఓటర్ల జాబితా సవరణ సమయంలో ఓటర్లు నివాసం మార్చుకుంటే ఆ కొత్త నివాసానికి అధికారులు వెళ్లి అక్కడే ఓటర్లుగా నమోదు చేసేవారు. అదే సమయంలో వారి పాత ఓటరు నమోదు వివరాలను ముఖ్య ఎన్నికల అధికారి సమన్వయం చేసి సరిచూసేవారు. గతంలో ప్రభుత్వం, ఎన్నికల అధికారులు ఓటర్లను గుర్తించి వారి పేర్లను జాబితాలో చేర్చే బాధ్యత తీసుకునేవారు. కానీ ఇప్పుడు సర్ విధానంలో ఓటర్లే తమ పేర్లను తిరిగి నమోదు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఓటర్ల అర్హతను వారి కుటుంబ సభ్యుల



సంఖ్య లేదా ఓటరుకు, వారి తల్లిదండ్రులకు మధ్య ఉన్న వయస్సు వ్యత్యాసం ఆధారంగా నిర్ణయించాలని ఏ చట్టం లేదా నిబంధన చెప్పడం లేదు.కానీ ఎన్నికల సంఘం ఇలాంటి అంశాల ఆధారం గా కొన్ని అసంబద్ధమైన, కంప్యూటర్ అల్గారిథమ్‌ల ఆధారిత ‘తార్కిక వ్యత్యాసాల తనిఖీలను’ చేపట్టింది. పశ్చిమబెంగాల్‌లో ఇలాంటి తనిఖీల కారణంగా 22లక్షల మంది ఓటు హక్కును కోల్పోవడం అత్యంత బాధాకరం. వీరంతా తమకు న్యాయం చేయాలని కోరుతూ కోర్టు ట్రిబ్యునళ్లను ఆశ్రయించారు.అలాగే ఢిల్లీలో ముస్లింలను ఇతరులతో పోలిస్తే ఎక్కువ సంఖ్యలో అనుమానాస్పద ఓటర్లుగా గుర్తించారు. ఓటర్ల అర్హతను నిర్ణయించడానికి ఎన్నికల సంఘం అనుసరిస్తున్న ‘తార్కిక వ్యత్యాసాల తనిఖీలకు చట్టబద్ధమైన ఆధారం ఉందా లేదా అనే విషయాన్ని కోర్టు తేల్చాలి. కోర్టు కేవలం ఓటరు నమోదు గడువును పొడిగించడం, ప్రాంతాల వారీ ముద్రించిన ఓటర్ల జాబితాలను ప్రదర్శించడం వంటి తాత్కాలిక పరిపాలనా పరిష్కారాలను మాత్రమే సూచించకూడదు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది. లక్షలాది మంది ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోయారని ఆరోపణలు ఎదురవుతున్న నేపథ్యంలో సుప్రీం కోర్టు జోక్యం చేసుకుని ఓటు హక్కును కాపాడాలని, దేశ ప్రజాస్వామ్య వ్యవస్థపై ఇంత తీవ్రమైన దెబ్బకొట్టిన ఎన్నికల సంఘాన్ని, ఆ సంఘాన్ని నిర్వహిస్తున్న బాధ్యులైన అధికారులను జవాబుదారీగా నిలబెట్టాలన్న అభిప్రాయం ఓటర్లలో కనిపిస్తోంది. అలాగే ప్రస్తుత ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను రద్దు చేసి, మొదటి నుంచి మళ్లీ ఈ ప్రకియను ప్రారంభించాలన్న వాదన వినిపిస్తోంది.

రాప్తాడు ఘటనలో నిందితుడు హేమంత్‌పై పోలీసు చర్యలకు వ్యతిరేకంగా ఫిర్యాదు

రాప్తాడు ఘటనలో నిందితుడు హేమంత్ యొక్క ప్రాథమిక హక్కు అయిన జీవించే హక్కు (ఆర్టికల్ 21) తీవ్రంగా ఉల్లంఘించబడిన విషయంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. పోలీసుల తీవ్రమైన దుష్ప్రవర్తన, అధికార దుర్వినియోగం, అనుచిత బలప్రయోగం ద్వారా నిం తుడి పట్ల విచక్షణారహితంగా కాల్పులు జరిపి, అతని జీవించే హక్కును తీవ్రంగా ఉల్లంఘించి నట్లు వచ్చిన సమాచారంపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసు కోవాలని కోరుతూ ఫిర్యాదు సమర్పించడమైనది. ఈ ఫిర్యాదులో సంబంధిత కాల్పుల్లో పాల్గొన్న పోలీసు అధికారులతో పాటు క్రింది అధికారులను కూడా బాధ్యులుగా పేర్కొనడం జరిగింది.

కాల్పుల్లో పాల్గొన్న సంబంధిత పోలీసు అధికారులు

గమనిక: ఈ ఫిర్యాదు కేవలం రాప్తాడు ఘటనలో నిందితుడు హేమంత్ ప్రాథమిక హక్కు అయిన జీవించే హక్కును ఉల్లంఘిం చినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసులపై విచారణ జరిపించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలనే ఉద్దేశంతో మాత్రమే చేయబడినది. ఇది అసలు ఘటనలో గాయపడిన విద్యార్థినికి న్యాయం జరగాలనే అంశానికి వ్యతిరేకమైనది కాదు. రాప్తాడు ఘటనలో గాయపడిన విద్యార్థిని త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.



మహిళల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట : మంత్రి సవిత



గ్లోబల్ వార్త – పరిగి : మహిళల సంక్షేమం, ఆర్థిక స్వావలంబన, ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. పెనుకొండ నియోజకవర్గంలోని పరిగి మండల కేంద్రంలో ఉన్న టెక్స్‌పోర్ట్ ఓవెర్సెస్ , ఇండియన్1 డిజైన్స్ ఎక్స్‌పోర్ట గార్మెంట్స్ పరిశ్రమ లను మంత్రి సవితమ్మ సందర్శించారు. ఈ సందర్భంగా పరిశ్రమల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగు లను కలిసి వారి యోగ క్షేమాలు, పని పరిస్థితులు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. మహిళల సంక్షేమం, విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. మహిళల జీవితాల్లో మరింత వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరంతరాయంగా కొనసాగాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ప్రజలు అండగా నిలవాలని కోరారు. కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించి అభివృద్ధికి మద్దతు తెలపాలని మహిళా ఉద్యోగులకు మంత్రి సవితమ్మ విజ్ఞప్తి చేశారు.



జడ్పీటీసీ అభ్యర్థి సరళ దేవి గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం

గ్లోబల్ వార్త – లింగాల

లింగాల మండలంలోని పెద్దకుడాల గ్రామంలో కూటమి జడ్పీటీసీ అభ్యర్థి యమ్మనూరు సరళ దేవి గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన పులివెందుల మాజీ జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి , పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం అమర్‌నాథ్ యాదవ్ లింగాల మండల టీడీపీ ఇంచార్జ్ దేవిరెడ్డి సంజీవ రెడ్డి , లింగాల మండల టీడీపీ అధ్యక్షుడు యమ్మనూరు విశ్వనాథ రెడ్డి ,లింగాల మండల సింగిల్ విండో అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి,కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలను కలిసి కూటమి అభ్యర్థి యమ్మనూరు సరళ దేవి కి మద్దతు తెలిపి, భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జడ్పీటీసీ అభ్యర్థి బొగ్గుల విజయలక్ష్మి ఇంటింటి ప్రచారం!

గ్లోబల్ వార్త – వేముల

వేముల గ్రామంలో వేముల మండల సోమవారం జడ్పీటీసీ అభ్యర్థి బొగ్గుల విజయలక్ష్మి కి ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి, పేర్ల లక్ష్మి, పేర్ల శేషారెడ్డి , జడ్పీటీసీ అభ్యర్థి బొగ్గుల విజయలక్ష్మి , మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలిసి ఎన్నికల్లో తమ ఓటు వేయాలని అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సానుకూలంగా స్పందిస్తూ తమ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేముల మండల టిడిపి నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

28 జిల్లాల జెడ్పీ స్థానాలు కూటమికే దక్కాలి నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

గ్లోబల్ వార్త – అమరావతి

కూటమి పార్టీల ముఖ్యనేతలతో సీఎం చంద్ర బాబు నాయుడు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలు, పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయన్నారు. ప్రశాంతంగా జరుగుతోన్న ఎన్నికలను చెడగొట్టాలని పులివెందులలో ప్రయత్నించారని విమర్శించారు. హింస సృష్టించాలని కూటమి పార్టీలను కవ్వించినా... సంయమనం పాటించా రన్నారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కౌంటింగ్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ముఖ్యమని సీఎం వెల్లడించారు. 28 జిల్లాల జెడ్పీ స్థానాలను కూటమి పార్టీలే కైవసం చేసుకోవాలని... ఆ మేరకు జెడ్పీటీసీ స్థానాలను గెలుచుకోవా లన్నారు. అలాగే ప్రతి మండలం లోనూ కూటమి జెండాలు రెపరెపలాడాలని.. ఆ దిశగా ఎంపీటీసీ స్థానాల్లో పైచేయి సాధించాలని తెలిపారు. ప్రతి గ్రామంలోనూ పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని... ప్రతి ఇంటికి సంక్షేమం అందించామన్నారు. ప్రజల ఆశలు నెరవేర్చేలా సుపరిపాలన అందిస్తున్నా మని తెలిపారు. కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని... కూటమి స్ఫూర్తితో అందరూ ఉమ్మడి కార్యాచరణ చేపట్టాలని చంద్రబాబు సూచించారు. కేంద్ర – రాష్ట్రాలతోపాటు... స్థానికంగానూ ఎన్డీఏ ప్రభుత్వమే ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షల కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పుకొచ్చారు. స్థానిక ఎన్నికలపై తాను, పవన్ కల్యాణ్, మాధవ్ చర్చించుకుంటున్నామని తెలిపారు. పట్టణ స్థానిక ఎన్నికల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదైందని.. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో పెద్ద ఎత్తున పోలింగ్ జరిగేలా చూడాలని ఆదేశించారు. ‘మన ఓట్లు మనం వేయించుకునేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ఓ పక్క స్థానిక ఎన్నికల హడావుడి ఉండగానే.. ఆర్నబ్ తుఫాన్ సహాయక చర్యలు చేపట్టాం. ఆర్నబ్ తుఫాన్‌లో పెద్ద ఎత్తున విద్యుత్ స్తంభాలు కూలిపోయి.. విద్యుత్ వ్యవస్థ ఇబ్బందుల్లో పడింది. విద్యుత్ వ్యవస్థను పునరుద్ధరించాం.. కూలిన స్తంభాలను తిరిగి ఏర్పాటు చేశాం. ఇప్పుడు మురసు తుఫాన్ ముప్పు పొంచి ఉంది. దీనిపై ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నాం’ అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి నాదెండ్ల మనోహర్, బీజేపీ ఏపీ అధ్యక్షుడు మాధవ్ పాల్గొన్నారు.

పులివెందుల మున్సిపాలిటీకి రీపోలింగ్ కోసం వైసీపీ పట్టు

ఏపీ హైకోర్టులో అనుబంధ పిటీషన్ దాఖలు చేసిన ఎంపీ అవినాష్ రెడ్డి



గ్లోబల్ వార్త – పులివెందుల

పులివెందుల మున్సిపల్ ఎన్నికలలో రీపోలింగ్ జరపాలంటూ జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి హైకోర్టులో అనుబంధ పిటిషన్ దాఖలు చేశారు. మున్సిపల్ ఎన్నికల సంద ర్భంగా పులివెందులలో తెలుగుదేశం నేతలు పోలీసులను అడ్డుపెట్టుకొని ఎలాంటి చేశారు అనేక అరాచకాలు చేశారని వాటిలో భాగంగానే వైకాపా పార్టీ పోలింగ్ ఏజెంట్లను కనీసం ఎన్నికల బూత్ వరకు రానివ్వకుండా పోలీసులు అడ్డం అలజడి సృష్టించారని, ప్రజలు గమనిం చారని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరపాలని 4రోజుల క్రితమే దాఖలు చేయగా దానికి అనుబంధంగా ఇవాళ మరో పిటిషన్ దాఖలు చేస్తూ వైసీపీ అభ్యర్థులకు, పోలింగ్ ఏజెంట్లకు, బూత్ ఏజెంట్లకు రక్షణకి విన్నవిస్తూ నిన్నటి పరిణామాలు, ఆధారాల్ని కోర్టుకు సమర్పించారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.యుగంధర్



గ్లోబల్ వార్త – లింగాల

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రజలందరూ సీజనల్ వ్యాధుల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని కడప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.యుగంధర్ పిలుపునిచ్చారు. సోమవారం లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను, వైద్య సేవలను పరిశీలిం చారు. ప్రస్తుతం తుపాను ప్రభావం వల్ల వర్షాలు ఎక్కువ పడే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అందరూ మరింత అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన సిబ్బందిని ఆదేశించారు. డాక్టర్ పి.యుగంధర్ మాట్లా డుతూ...దోమల నివారణకు జాగ్రత్తలు: వర్షాలు కురుస్తున్నందున నిల్వ ఉన్న నీటిలో దోమలు గుడ్లు పెట్టి వృద్ధి చెందుతాయని, దీనివల్ల మలేరియా, డెంగ్యూ వంటి ప్రమాదకరమైన వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందన్నారు. కాబట్టి ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గర్భిణుల నమోదు: గర్భిణీ స్త్రీలు ఏమాత్రం ఆలస్యం చేయకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేర్లు నమోదు చేసుకొని వారికి సేవలు అందించాలని సూచించారు. ?క్రమం తప్పకుండా టీకాలు: పిల్లలకు షెడ్యూల్ ప్రకారం అందించాల్సిన వ్యాధి నిరో ధక టీకాలను వేళకు ఇవ్వాలని వైద్యాధికారులకు, ఆరోగ్య సిబ్బందికి ఆదేశిం చారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఖాజా మౌనద్దీన్, స్థానిక వైద్యాధికారులు డాక్టర్ ప్రసన్న కుమార్, డాక్టర్ గౌతమి, సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్, సూపర్వైజర్ సరస్వతి, సిహెచ్ఓలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు .

మరోసారి బయటపడ్డ వైఎస్ జగన్ అసలు నైజం

గ్లోబల్ వార్త – తాడేపల్లి

మరోసారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అసలు నైజం బట్టబయలైంది. ఒకవైపు సామాజిక మాధ్యమాలలో, పబ్లిక్ మీటింగ్‌లలో మొసలి కన్నీరు కారుస్తూ.. మరోవైపు తెరవెనుక తన లాయర్ల ద్వారా అరాచక శక్తులకు రక్షణ కవచం ఏర్పాటు చేయడం ఆయన నేరమయ వైఖరికి నిదర్శనం. రాప్తాడు ప్రభుత్వ పాఠశాలలో హేమంత్ అనే మృగం ఎలక్ట్రిక్ రంపంతో పదేళ్ల పసిపిల్లలపై రక్తపుటేరులు పారించిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. ఈ దారుణాన్ని ఖండిస్తూ, బాధితులకు 50 లక్షల పరిహారం ఇవ్వాలని, కూటమి ప్రభుత్వం సిగ్గుతో తలదించు కోవాలని జగన్మోహన్ రెడ్డి మీడియా ముందు పెద్ద పెద్ద స్టేట్‌మెంట్లు ఇచ్చారు. కానీ, అదే హేమంత్‌పై పోలీసులు జరిపిన కాల్పులను, చికిత్స అందిస్తున్నా కూడా తప్పుపడుతూ హైకోర్టులో ఏకంగా పిల్ దాఖలు చేయించింది ఎవరు? 2021లో వైఎస్ జగన్ ప్రభుత్వం ఏపీఎస్ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమించిన ప్రముఖ న్యాయవాది మంచాల సాల్మన్ రాజు! జగన్ కనుసన్నల్లోనే నడిచే ఈ పార్టీ శక్తులు, హేమంత్ వంటి రాక్షసుడికి చట్టపరమైన రక్షణ కల్పించడానికి కోర్టు మెట్లు ఎక్కాయి. సమాజంలో ఒకవైపు శాంతిభద్రతల గురించి నీతులు మాట్లాడటం, మరోవైపు నేరస్థులను కాపాడటానికి లాయర్లను రంగంలోకి దించడం ఏ రకమైన నాయకత్వం? ప్రజలను మభ్యపెట్టడానికి ఒక మాట, నేరస్థులను రక్షించడానికి మరొక మార్గం ఎంచుకోవడం వైఎస్ జగన్ నైజం. రాప్తాడు ఘటనలో పసిపిల్లల ప్రాణాలతో చెలగాటమాడిన హేమంత్‌కు అండగా నిలుస్తున్న ఈ వైఖరిని రాష్ట్ర ప్రజలు తీవ్రంగా అసహ్యించుకున్నారు. ఇప్పటికైనా ఈ నేర రాజకీయ నాటకాలను మాని, మాన వత్వంతో బాధితులకు అండగా ఉండాల్సిందిపోయి నేరస్థుల కోసం అమానుషంగా కోర్టులకెక్కడం సిగ్గుచేటు!

మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో విశేష పూజలు

గ్లోబల్ వార్త – పులివెందుల



పులివెందుల పట్టణంలోని గుంత బజార్ సమీపంలో ఉన్న ఎంతో పురా తనమైన ప్రసిద్ధి గాంచిన శ్రీ మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో సోమవారాన్ని పురస్కరించుకొని శ్రీ మిట్టమ ల్లేశ్వ రుని విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమాల్లో భాగంగా తెల్లవారుజామున నుండి స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు రుద్ర, శివ స్వాముల ఆధ్వ ర్యంలో స్వామివారికి పంచా మృత అ భిషేకం, భస్మాభిషేకం, సహస్ర నామ అష్టోత్తర శత నామావళి, భీష్మాభిషేకం, లిం గా ష్టకం మహా మంగళ హారతులు తదితర పూజా కైకర్యాల అనం తరం మిట్ట మల్లేశ్వరుడు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శ నమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ రానున్న కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శివాలయం లో ప్రతిరోజు విశేష పూజలు ధూప, దీప, నైవేద్యాలు, ఘనంగా నిర్వహిం చడం జరుగుతోందని అన్నారు. ఈ సందర్భంగా ఆలయానికి పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పరమశివునికి ఎంతో నమ్మకంతో భక్తి శ్రద్ధలతో మొక్కలు చెల్లించి విశేష పూజలు నిర్వ హించడం జరిగిందన్నారు. అనంతరం అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఆలయ నిర్వహకులు, భక్తులు, ఎండోమెంట్ అధికారులు పాల్గొన్నారు.



జగన్ చెప్పేవన్నీ పచ్చి అబద్ధాలే

పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి

గ్లోబల్ వార్త – పులివెందుల


పులివెందుల ప్రజలు స్వేచ్ఛ, స్వచ్ఛందంగా ఓట్లు వేసే పరిస్థితి రావడానికి ఓర్వలేకనే జగన్మోహన్ రెడ్డి విమర్శలని పులివెందుల టిడిపి ఇన్చార్జ్ బీటెక్ రవి పేర్కొన్నారు. పులివెందుల పురపాలక ఎన్నికల సందర్భంగా వస్తున్న విమర్శలపై ఆయన మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ పులివెందులలో ప్రశాంతంగా పోలింగ్ జరిగితే ఎదురుదెబ్బ తప్పదనే భయంతోనే వైఎస్ జగన్ డ్రామాలాడుతున్నారని జగన్ చేస్తున్న ఆరోపణల్లో వాస్తవాలు లేవని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారని, జగన్ మోహన్ రెడ్డి ఓటు వేయడానికి వచ్చి విధ్వంసం సృష్టించే ప్రయత్నం చేశారని, పులివెందులలో టిడిపి శ్రేణులు నామినేషన్ వేయడాన్నే నేటికి వారు జీర్ణించుకోలేకపోతున్నారని వాటి కనుగుణంగానే నామినేషన్ల రోజు మంది మార్బలంతో పోలీసులపై దాడి అదేవిధంగా నేడు ఏజెంట్లను అడ్డుకున్నారంటూ ఆవేదన చెందుతున్నారని వైకాపా శ్రేణులు చేసిన అలజడిలో తెదేపా శ్రేణులు గాయపడ్డారని, ఉలిమెల్ల సమీపంలో వారి వాహనాలను వైకాపా శ్రేణులు ధ్వంసం చేసి నిందలు తెదేపాపై మోపుతున్నారని మొత్తం మీద పులివెందులలో ప్రశాంతంగా ఎన్నికలు జరగడం జగన్మోహన్ రెడ్డికి స్వతహాగా ఇష్టం లేదని దానికి అనుగుణంగానే ఆయన లేనిపోని విమర్శలు చేస్తున్నారని తెలియజేశారు.



భారత నౌకాదళానికి 8 అత్యాధునిక యుద్ధనౌకలు..

రూ.53,866 కోట్లతో ఒప్పందం


భారత నౌకా దళాన్ని పటిష్ఠం చేసే విధంగా కొత్తతరం యుద్ధ నౌకల తయారీకి రక్షణ మంత్రిత్వ శాఖ ఒప్పందం కుదుర్చుకుంది. వివరాల్లోకి వెళితే.. ఈ ఒప్పందంలో భాగంగా.. జీఆర్ఎస్ఈకి 5 కార్వెట్‌లు.. గోవా షిప్‌యార్డ్‌కు (+ూా) 3 యుద్ధనౌకల నిర్మాణ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు రక్షణశాఖ తెలిపింది. ఈ ప్రాజెక్టు ద్వారా షిప్‌యార్డుల్లో 72 లక్షలు, ఎంఎస్ఎంఈలలో 4.6 కోట్ల మేరకు ఉపాధి లభిస్తుందని రక్షణ శాఖ పేర్కొంది. ఈ 8 కార్వెట్లను.. ఆకాశం, సముద్ర ఉపరితలం, నీటి అడుగున.. ఒకేసారి దాడి చేసే విధంగా అత్యాధునిక టెక్నాలజీతో రూపుదించనున్నట్లు వెల్లడించింది. 'మేక్ ఇన్ ఇండియా'లో భాగంగా స్వదేశీ డిజైన్, టెక్నాలజీతో యుద్ధనౌకల నిర్మాణం చేపట్టనున్నట్లు రక్షణ శాఖ పేర్కొంది.



ఎర్రన్నాయుడు ఆశయాలే నా మార్గం..
ప్రజాసేవే నా లక్ష్యం: మంత్రి అచ్చెన్నాయుడు

కేంద్ర మాజీ మంత్రి కింజరాపు ఎర్రన్నాయుడు 14వ వర్ధంతి సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు నివాళులర్పించారు. ఉత్తరాంధ్ర గుండెచప్పుడు, తెలుగు దేశం పార్టీకి వెన్నెముకగా నిలిచిన ప్రజానాయకుడు ఎర్రన్నాయుడు అని కొని యాడారు. ఎన్టీఆర్ ఆశయాలకు అంకితమై.. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి జీవి తాంతం కృషి చేసిన నాయకుడు ఎర్రన్న అని అన్నారు. చంద్రబాబు నాయుడికి అత్యంత ఆప్తుడిగా, రాజకీయంగా క్లిష్ట పరిస్థితుల్లో పార్టీకి అండగా నిలిచిన ధీశాలి అని చెప్పుకొచ్చారు. నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, నాలుగుసార్లు ఎంపీగా, కేంద్ర మంత్రిగా ప్రజలకు విశేష సేవలందించారని గుర్తుచేశారుఉత్తరాంధ్ర అభివృద్ధికి, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పనకు, వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి నిరం తరం శ్రమించిన ప్రజానాయకుడు ఎర్రన్నాయుడు అని మంత్రి తెలిపారు. జాతీయ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీ గళాన్ని బలంగా వినిపించి, తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని చాటారన్నారు. పదవుల కంటే ప్రజలకే ప్రాధాన్యమిస్తూ.. కార్యకర్తలకు కష్టమొస్తే నేనున్నానంటూ భరోసా ఇచ్చిన గొప్ప నాయకుడని కొనియాడారు. 'ఎర్రన్నాయుడు నాకు అన్నయ్య మాత్రమే కాదు.. రాజకీయ గురువు, మార్గదర్శి.. నా రాజకీయ ఎదుగుదలకు పునాది వేసిన వ్యక్తి. భౌతికంగా దూరమై 14 ఏళ్లు గడిచినా మా అన్నయ్య జ్ఞాపకాలు సజీవమే.. ఆయన ఆశయాలే నా మార్గం, ప్రజాసేవే నా లక్ష్యం' అని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

అమెరికా నుంచి వచ్చి ఓటు!



రాజ్యాంగం పట్ల గౌరవం, చంద్రబాబుపై ఉన్న అభిమానంతో నందిగామ మున్సిపల్ ఎన్నికల్లో ఓటేయడానికి తాను అమెరికా నుంచి వచ్చినట్లు ప్రవాస భారతీయుడు వాసిరెడ్డి వంశీకృష్ణ తెలిపారు. న్యూజెర్సీలో నివాసం ఉండే వంశీకృష్ణ హైదరాబాద్ విమానాశ్రయం లో దిగి.. రోడ్డుమార్గంలో నేరుగా 9వ వార్డులోని పోలింగ్ కేంద్రానికి వచ్చారు. ప్రతి ఎన్నికల్లోనూ తన ఓటును వినియోగించు కుంటున్నట్లు తెలిపారు

'రాప్తాడు బాలిక ఆరోగ్యం మెరుగుపడుతోంది'

ఎక్స్‌లో మంత్రి లోకేశ్ పోస్ట్

గ్లోబల్ వార్త - అనంతపురం

రాప్తాడు ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలిక ఆరోగ్య పరిస్థితిపై మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదిక గా స్పందించారు. బాలిక ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని, ఈ వార్త తనకు ఎంతో ఆనం దాన్ని కలిగించిందన్నారు. విద్యార్థిని త్వరగా కోలు కోవాలని ప్రార్థిస్తున్న ప్రతి ఒక్కరికీ ఎంతో ఊరట నిచ్చే శుభవార్త అని చెప్పుకొచ్చారు. బాలిక త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు.

లోకేశ్ పోస్ట్..

'ఈ రోజు ఉదయాన్నే బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రి వైద్యులు.. ఎంతో సంతోషాన్ని కలిగించే వార్త చెప్పారు. రాప్తాడులో ఉన్మాది దాడి లో తీవ్రంగా గాయపడిన బాలిక ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోంది. వైద్యుల సూచనలను అర్థం చేసుకుని స్పంది స్తోంది. బాలిక ఆరోగ్యం మెరుగు పడుతోందన్న వార్త నాకు ఎంతో ఆనందాన్ని కలిగిం చింది. ఇది నాకే కాదు, ఆ విద్యార్థిని త్వరగా కోలు కోవాలని ప్రార్థిస్తున్న ప్రతి ఒక్కరికీ ఎంతో ఊరట నిచ్చే శుభవార్త. బాలిక త్వరగా పూర్తిగా కోలు కుని, చిరునవ్వులతో మన ముందుకు రావాలని మన స్ఫూర్తిగా కోరుకుం టున్నాను' అంటూ ఎక్స్‌లో మంత్రి లోకేశ్ పోస్ట్ చేశారు. కాగా అనంతపురం జిల్లా రాప్తాడు జెడ్పీ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థి నిపై ఓ ఉన్మాది రంపంతో దాడి చేసిన ఘట న సంచలనం రేపింది. ఈ ఘటనలో బాధితురాలు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. అయితే బాలికపై సదరు వ్యక్తి దాడి చేస్తున్న సమయంలో ఆమె స్నేహితురాలు లక్ష్మి ఎంతో ధైర్యంతో అతడిని అడ్డుకునే ప్రయత్నం చేసింది. దీంతో బాలిక కూడా గాయాలపాలై చికిత్స పొందుతోంది. ఈ క్రమంలో లక్ష్మి ధైర్య సాహసా లపై మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. బాధితురాలిపై దాడి సమ యంలో స్నేహితురాలు లక్ష్మి ధైర్యానికి మంత్రి ప్రశం సలు కురి పించారు. దుండగుడిని చూసి పారిపో కుండా బాధితురాలిని రక్షించేందుకు లక్ష్మి ప్రయ త్నం చేసిందన్నారు. ఆ రెండు కుటుంబాలకు ప్రభు త్వం అండగా నిలబడుతుందని లోకేశ్ స్పష్టం చేశారు.

రాప్తాడు నిందితుడిపై కాల్పుల ఘటన హైకోర్టుకు న్యాయవాదులు..

అనంతపురం: రాప్తాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిపై దాడి చేసిన హేమంత్‌పై పోలీసులు కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు చేరింది. కాల్పుల ఘటనపై స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలంటూ పలువురు న్యాయవాదులు కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు సోమవారం ఉదయం పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై వెంటనే విచారణ చేపట్టాలని కోరారు. అయితే, పిటిషన్‌ను స్వీకరించిన ధర్మాసనం.. మంగళవారం విచారణ చేపడతామని పేర్కొంది. ఈ సందర్భంగా న్యాయవాదులు పిటిషన్‌లో కీలక విషయాలను ప్రస్తా వించారు. ఘటనకు సంబంధించిన వీడియో ఫుటేజ్, సీసీటీవీ రికా ర్డులు, వైద్య నివేదికలను భద్రపరచాలని కోరారు. ఫోరెన్సిక్ ఆధారా లను కూడా పరిశీలించాలని విన్నవించారు. హేమంత్ వాంగ్మూ లాన్ని మెజిస్ట్రేట్ ముందు నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. బాధితుడి వాంగ్మూలం, వీడియో రికార్డింగ్‌ను సీల్డ్ కవర్‌లో హైకోర్టుకు సమర్పించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, డీజీపీ, జిల్లా కలెక్టర్‌తో పాటు మరో తొమ్మిది మందిని ప్రతివాదులుగా చేర్చారు.

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు కేంద్రాలు ఖరారు...!

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



గ్లోబల్ వార్త - కడప : జిల్లాలో త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ సాధారణ ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని ఐదు రెవెన్యూ డివిజన్ల పరిధిలో ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లు, స్ట్రాంగ్ రూమ్‌లు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. బద్వేల్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని బి.కోడూరు, మైదుకూరు, సాకన్, బి.మట్టం, గోపవరం, కలసపాడు, పోరుమామిళ్ల మండలాలకు బద్వేల్‌లోని అంబేద్కర్ గురుకులాన్ని కేంద్రంగా ఖరారు చేసినట్లు తెలిపారు. జమ్మల మడుగు రెవెన్యూ డివిజన్ పరిధిలోని మైలవరం, దువ్వూరు, పెద్దముడియం, ప్రొద్దుటూరు మండలాలకు జమ్మలమడుగు లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను కేంద్రంగా నిర్ణయించి నట్లు పేర్కొన్నారు. కడప రెవెన్యూ డివిజన్ పరిధిలోని సిద్ధవ టం, ఒంటిమిట్ట మండలాలకు కడపలోని మౌలానా ఆజాద్ ఉర్దూ విశ్వవిద్యాలయాన్ని కేటాయించినట్లు వెల్లడించారు. పులివెందుల రెవెన్యూ డివిజన్ పరిధిలోని లింగాల, పులివెందుల, వేముల, వేంపల్లె మండలాలకు పులివెందులలోని జెడ్పీహెచ్ఎస్, రామనప్ప సత్రం, అన్నకాలమగుడు పాఠశాలను కేంద్రంగా ఖరారు చేసినట్లు తెలిపారు. రాజంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని నందలూరు, రాజంపేట, టి.సుండుపల్లి, వీరబల్లి మండలాలకు రాజంపేటలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ను కేంద్రంగా నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఖరారు చేసిన కేంద్రాల్లో అవసరమైన అన్ని వసతులు కల్పించాలని సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులను ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో బారికేడ్లు, ఇతర భద్రతా ఏర్పాట్లను పంచాయతీరాజ్ శాఖ కార్యనిర్వాహక, సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్లు నిబంధనల ప్రకారం పర్యవేక్షించాలని సూచించినట్లు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణ లో ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల షెడ్యూల్‌లో మార్పులు
పోలింగ్ నవంబర్ 5కు వాయిదా.. నవంబర్ 7న ఓట్ల లెక్కింపు

ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. నవంబర్ 3న జరగాల్సిన పోలింగ్‌ను నవంబర్ 5వ తేదీకి వాయిదా వేస్తూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రభుత్వం జారీ చేసిన తాజా ఉత్తర్వుల ప్రకారం..

నవంబర్ 3: గతంలో ప్రకటించిన పోలింగ్ తేదీ.

నవంబర్5(గురువారం): ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్.

నవంబర్ 6: అవసరమైన చోట రీపోలింగ్.

నవంబర్ 7 (శనివారం): ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన.


ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించాలని అధికారులను ఆదేశించింది. ప్రభుత్వ తాజా ఉత్తర్వులతో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్‌లో మార్పులు చోటుచేసుకున్నాయి.

రాప్తాడు బాలికకు వైఎస్ జగన్ పరామర్శ

గ్లోబల్ వార్త - అనంతపురం

అనంతపురం జిల్లా రాప్తాడులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన బాలికను వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పరామర్శించారు. బెంగళూరు లోని మణిపాల్ ఆస్పత్రిలో చికిత్స పొందు తున్న బాలికను వైఎస్ జగన్ పరామర్శించారు. ఈ క్రమంలోనే డాక్టర్లతో మాట్లాడిన వైఎస్ జగన్.. బాలిక ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. ఆమెకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను వైఎస్ జగన్ తెలుసుకున్నారు. అనంతరం బాలిక కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి, వారికి ఆయన ధైర్యం చెప్పారు.





పులివెందులలో గొడవల సృష్టికి గొడ్డలి పార్టీ యత్నం

గ్లోబల్ వార్త -పులివెందుల

పులివెందులో గొడ్డలి పార్టీ అధ్యక్షుడు గొడవలు సృష్టించే ప్రయత్నం చేశారు. కూటమి పార్టీల నేతలను... పోలీసులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు. అయినా కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలు సంయమనం పాటించారు' అని సీఎం చంద్ర బాబు పేర్కొన్నారు. ఆదివారం కూటమి పార్టీ నేతలు, కార్యకర్తలతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక ఎన్నికలు జరుగుతున్న తీరును చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు



యూపీఐ లావాదేవీల్లో జోరు

అక్టోబరులో 2,547 కోట్లుగా నమోదు.. విలువ రూ.31.53 లక్షల కోట్లు

యూపీఐ లావాదేవీలు జోరుగా పెరుగుతున్నాయి. మొదటిసారిగా అక్టోబరు నెలలో యూపీఐ లావాదేవీలు 2,500 కోట్ల మార్క్‌ను దాటాయి. అలాగే రోజువారీ సగటు లావాదేవీల విలువ మొదటిసారి రూ.లక్ష కోట్లను దాటడం గమనార్హం. మర్చంట్ డిస్కౌంట్ రేటు (ఎండీఆర్) చార్జీలను విధించడంపై ఓ వైపు చర్చ జరుగుతున్న తరుణంలో ఈ స్థాయిలో డిజిటల్ చెల్లింపులు పెరగడం ప్రాధాన్యం సంతరించు కుంది. అక్టోబరులో 2,547 కోట్ల లావాదేవీలను యూపీఐ ప్రాసెస్ చేసింది. వీటి విలువ రూ.31.53 లక్షల కోట్లు. సెప్టెంబరులో రూ.29.37 లక్షల కోట్ల విలువైన 2,407 కోట్ల లావాదేవీలు జరిగాయి. నెలవారీగా చూస్తే లావాదేవీల పరిమాణం 5.8 శాతం పెరగ్గా.. చెల్లింపుల విలువ 7.4 శాతం వృద్ధి చెందింది. రోజువారీ సగటు లావాదేవీలూ పెరిగాయి. సెప్టెంబరులో రోజువారీ సగటు లావాదేవీలు 80.2 కోట్లు ఉండగా.. అక్టోబరులో 2.5 శాతం పెరిగి 82.2 కోట్లకు చేరాయి. అలాగే రోజువారీ సగటు లావాదేవీల విలువ 3.9 శాతం వృద్ధితో రూ.97,913 కోట్ల నుంచి రూ.1,01,707 కోట్లకు చేరుకున్నాయి. వార్షిక ప్రాతిపదికన అక్టోబరులో లావాదేవీల పరిమాణం 23 శాతం పెరిగింది. విలువ వృద్ధి మాత్రం 18 శాతం నుంచి 16 శాతానికి తగ్గింది.

ఐర్లాండ్‌పై నమీబియా చరిత్రాత్మక విజయం



స్పోర్ట్స్ డెస్క్: నమీబియా క్రికెట్ జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది. ఐసీసీ ఫుల్ మెంబర్ జట్టుపై మొట్టమొదటి సారి వన్డే సిరీస్ గెలిచింది. ఐర్లాండ్‌పై ఐదో వన్డేలో విజయం సాధించి ఈ అరుదైన ఘనత సాధించింది. ఐదు వన్డేల సిరీస్ ఆడేందుకు నమీబియా పర్యటనకు ఐర్లాండ్ వెళ్లింది. ఈ క్రమంలో తొలి వన్డేలో పసికూన నమీబియాను 55 పరుగుల తేడాతో ఓడించిన ఐరిష్ జట్టు.. రెండో వన్డేలో మాత్రం 31 పరుగుల తేడాతో ఓడింది.

ఈ క్రమంలో మూడో వన్డేలో నమీబియా 63 పరుగుల తేడాతో గెలవగా నాలుగో వన్డేలో ఐర్లాండ్ ఏకంగా 130 పరుగుల భారీ తేడాతో ఆతిథ్య జట్టును మట్టికరిపించింది. దీంతో సిరీస్ 2-2తో సమం కాగా.. ఆదివారం నాటి నిర్ణయాత్మక మ్యాచ్‌లో నమీబియా అదర గొట్టింది. దీంతో 3-2 తేడాతో వన్డే సిరీస్ ను నమీబియా కైవసం చేసుకుంది. విండ్‌హోక్ వేదిక గా జరిగిన ఐదో వన్డేలో టాస్ గెలిచిన ఐర్లాండ్ తొలుత బ్యాటింగ్ ఎంచుకోగా.. నమీబియా బౌలర్లు దెబ్బకు 33.1 ఓవర్లలో కేవలం 129 పరుగులకు ఆలౌటైంది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన నమీబియా కేవలం 21.2 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టపోయి 131 పరు గులు స్కోరు చేసింది. లారెన్ స్టీంకాంప్ 46, కెప్టెన్ గెర్హార్డ్ ఎరాస్మస్ 30 పరుగులతో రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. ఈ విజయంతో నమీబియా ఐర్లాండ్‌తో వన్డే సిరీస్‌ను 3-2తో కైవసం చేసుకుంది. తద్వారా టెస్టు హోదా ఉన్న జట్టుపై తొలిసారి ఈ ఘనత సాధించిన జట్టుగా నమీబియా నిలిచింది.

శ్రీలంకను తక్కువగా అంచనా వేయొద్దు..

ఫిట్‌నెస్‌పై ఫోకస్ పెట్టండి: గంభీర్



న్యూజిలాండ్‌తో టీ20 సిరీస్ కైవసం చేసుకున్న టీమిండియాకు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పలు కీలక సూచనలు చేశాడు. డిసెంబర్‌లో శ్రీలంక జట్టు భారత పర్యటనకు రానుంది. డిసెంబర్ 13 నుంచి మూడు టీ20ల సిరీస్ జరగనుంది. ఇందుకోసం ఇప్పటి నుంచి సిద్ధం కావాలని ప్లేయర్లకు గంభీర్ సూచించాడు. నెల రోజుల విరామం ఉన్నప్పటికీ సమయం వృథా చేసుకోకుండా ఫిట్‌నెస్‌పై దృష్టి పెట్టాలని చెప్పాడు.

'న్యూజిలాండ్ పర్యటనలో భారత టీ20 జట్టు మంచి ఆరంభాన్ని ఇచ్చింది. మీరు తలెత్తుకుని స్వదేశానికి వెళ్లొచ్చు. చివరి రెండు మ్యాచ్‌ల్లోనూ గెలవాలని అనుకున్నాం. కానీ కొన్నిసార్లు ఇలాం టివి జరుగుతుంటాయి. మనం ఎక్కువగా టీ20 క్రికెట్ ఆడటం లేదు. ఇప్పుడు నెల రోజుల విరామం ఉంది. ఈ సమయంలో ప్రతి ఒక్కరూ ఫిట్‌నెస్‌ను కాపాడుకోవాలి. శ్రీలంక సిరీస్ కోసం బాగా సిద్ధం కావాలి. ఏ ప్రత్యర్థినీ తక్కువ అంచనా వేయకూడదు. జట్టుగా నిరంతరం ఎదుగుతూ ఉండాలి. జట్టుగా ఆలోచించాలి. జట్టుగానే ఆడాలి. విజయాలు అవే వస్తాయని నిర్లక్ష్యంగా వ్యవహరించకండి. ఫిట్‌నెస్‌ను కాపాడుకోండి' అని గంభీర్ స్పష్టం చేశాడు.



భారత సీనియర్ బ్యాటర్ సంజు శాంసన్‌ను తప్పించి యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీకి అవకాశం ఇవ్వాలంటూ కొంతకాలంగా డిమాం డ్లు వినిపిస్తూనే ఉన్నాయి. తాజాగా న్యూజి లాండ్‌తో టీ20 సిరీస్‌లో సంజు ఆశించిన స్థాయిలో రాణించలేదు. గతంలో సంజుకు మద్దతుగా నిలిచిన మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్‌పై సోషల్ మీడియాలో ఫ్యాన్స్ టార్గెట్ చేశారు. ఈ సిరీస్ మొత్తం సంజు విఫలమయ్యా డంటూ వెక్కిరిస్తూ పోస్ట్‌లు పెట్టారు. దీనికి అశ్విన్ కూడా అదిరిపోయే కౌంటర్ ఇచ్చాడు. ఈ ఫ్యాన్స్ వర్సెస్ అశ్విన్ వార్ నెట్టింట వైరల్‌గా మారింది. న్యూజిలాండ్‌తో హామిల్టన్ వేదికగా జరిగిన ఐదో టీ20లో సంజు 10 బంతులు ఎదుర్కొని కేవలం 4 పరుగులకే ఔటయ్యాడు. దీంతో ఓ అభిమాని అశ్విన్‌ను ఉద్దేశించి సోషల్ మీడియా లో పోస్ట్ పెట్టాడు. 'మీ ఫస్ట్ ఛాయిస్ సంజు సిరీస్ మొత్తం ఫెయిలయ్యాడు. దీనికి ఏమం టారు?' అని ప్రశ్నించాడు. 'మీరెప్పుడు అతడి గురించే ఆలోచిస్తుంటారు.. సంజు మీకు అబ్సె షన్‌లా మారాడు' అనే అర్థం వచ్చేలా అశ్విన్ అదిరిపోయే రిప్లై ఇచ్చాడు. అయితే అశ్విన్ సమాధానంతో వివాదం అక్కడితో ఆగ లేదు. కొందరు అభిమానులు మరోసారి స్పంది స్తూ.. సంజుకు మద్దతు ఇవ్వడం పేరుతో ప్రాం తీయ వాదాన్ని ప్రోత్సహిస్తున్నారంటూ విమర్శిం చారు. దేశం తరఫున ఆడే జట్టులో ప్రతిభకు ప్రాధా న్యత ఇవ్వాలని, యువ ఆటగాడు వైభవ్ సూర్య వంశీనే తమ ఫస్ట్ ఛాయిస్ అంటూ అభి ప్రాయపడ్డారు.



హర్మన్ హ్యాట్రిక్

జలంధర్: ఆసియా చాంపియన్స్ ట్రోఫీ హాకీలో ఆతిథ్య భారత్ జోరు మామూలుగా లేదు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ హ్యాట్రిక్ గోల్స్ తో దుమ్ము రేపడంతో మన జట్టు లీగ్ దశలో వరుసగా నాలుగో విజయం నమోదు చేసింది. ఆదివారం జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ 4-2తో మలేసియాను ఓడించింది. ఈ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ (3వ, 33వ, 58వ నిమిషం) మూడు గోల్స్‌తో మురిపించాడు. స్ట్రయికర్ సుఖ్‌జీత్ సింగ్ (43 ని) మరో గోల్ చేశాడు. అఖిముల్లా అన్వర్ (25 ని), షెల్లో సిల్వేరియస్ (60ని) మలేసియాకు గోల్స్ అందించారు. ఆరు జట్ల ఈ టోర్నీలో భారత్, మలేసియాతోపాటు జపాన్, దక్షిణ కొరియా ఇప్పటికే సెమీఫైనల్లో ప్రవేశించాయి. ఆది వారం జరిగిన ఇతర మ్యాచుల్లో దక్షిణ కొరియా 5-0తో బంగ్లాదేశ్‌పై గెలుపొందగా.. చైనా, జపా న్ జట్ల మధ్య పోరు 2-2తో డ్రాగా ముగిసింది.

చైనా డిక్టేటర్‌పై జోక్ ఎఫెక్ట్..
ఎంబాపెకు షాకిచ్చిన కంపెనీలు!



ఫ్రాన్స్ స్టార్ ఫుట్‌బాల్ ప్లేయర్ కైలియన్ ఎంబాపె చేసిన ఓ సరదా వ్యాఖ్య ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో వివాదానికి దారితీసింది. చైనా మాజీ అధ్యక్షుడు మావో జెడాంగ్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై చైనాలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఎంబాపె క్షమాపణలు చెప్పినప్పటికీ చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని టెలివిజన్ ఛానల్ సీసీటీవీ (జఙఎ) లా లిగా మ్యాచ్‌ల ప్రసారాలను నిలిపివేసింది. ఆదివారం జరిగిన రియల్ మాడ్రిడ్ మ్యాచ్‌ను కూడా ప్రసారం చేయలేదు. చివరకు ఎంబాపెను బ్రాండ్ అంబాసిడర్‌గా తొలగిస్తూ కంపెనీలు కీలక నిర్ణయం తీసుకున్నాయి.

హుస్సాముద్దీన్‌కు రజతం



న్యూఢిల్లీ: తెలంగాణ బాక్సర్ మహ్మద్ హుస్సాముద్దీన్ ఇంటర్నేషనల్ టామర్ బాక్సింగ్ టోర్నీలో రజత పతకం సాధిం చాడు. ఫిన్లాండ్‌లోని టాంపెరెలో ఆది వారం జరిగిన ఈ పోటీల్లో హుస్సా ముద్దీన్ 60 కిలోల కేటగిరి ఫైనల్లో ప్రత్యర్థి చేతిలో ఓటమిపాలై రజతంతో సరిపెట్టు కున్నాడు. ఇక, ఈ టోర్నీలో భారత బాక్సర్లు మొత్తంగా నాలుగు స్వర్ణాలు, రెండు రజతాలు, ఎనిమిది కాంస్యాలు గెలిచారు.

PRINTED, PUBLISHED AND OWNED DONDLAVAGU BHAVYA, PRINTED AT LAKSHMI OFFSET PRINTERS, CHUTTUGUNTA, VIJAYAWADA AND PUBLISHED FROM VIJAYAWADA
D.NO. 28-2-22, II FLOOR, SHAIK MOHIDDEEN STREET, ARUNDELPET, VIJAYAWADA-520002. EDITOR DONDLAVAGU BHAVYA. PH . 08562-461571 APTEL/2025/16480